# Swachh Bharat Programme Conducted by NSS at Dravidian University

## ద్రావిడలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**Date: 20.12.2019**

ద్రావిడ విశ్వవిద్యాలయం, జాతీయ సేవా పథకం (NSS) విభాగం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 150 వ జన్మదిన సంవత్సరం కార్యక్రమాలలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం జరిగింది. ద్రావిడ విశ్వవిద్యాలయం ఫలహారశాల సమీపంలో సహజంగా ఏర్పడిన తామరమడుగు రంగుల పూలతో అందంగా కనిపిస్తూ ఉంటుంది. నీటి కోళ్ళు వంటి అనేక రకాల పక్షులు ఇక్కడ కనిపిస్తాయి. విశ్వవిద్యాలయంలోని వివిధ సప్లై ఛానళ్ళ ద్వారా అందులో చేరిన నీరు బయటకు వెళ్లకుండా విశ్వవిద్యాలయం అక్కడ వాటర్షెడ్ ను ఏర్పాటు చేసింది. అందులో పూడిక పేరుకొని పోవటంతో ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య జి లోకనాథ్ రెడ్డి గారి సూచనల మేరకు జాతీయ సేవా పథకం వాలంటీర్లు పూడికతీతకు నడుం బిగించారు. జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ చిన్న రెడ్డయ్య, ఆధ్వర్యంలో జరిగిన ఈ పూడికతీత కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ గోపాల్, కేశవమూర్తి, పళని, డాక్టర్ శ్రీ ప్రియ, మెర్సీ జ్యోతి తమ యూనిట్లలోని వాలంటీర్లతో ఇందులో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూడిక తీశారు, మడుగు గట్లపై పేర్కొన్న చెత్తను తొలగించారు. విశ్వవిద్యాలయ శాస్త్ర విభాగాల డీన్ ఆచార్య వరదరాజులు నాయుడు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అభియాన్ కార్యాచరణలో భాగంగా త్వరలో సమీప గ్రామాలకు వెళ్లనున్నట్లు జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ చిన్న రెడ్డయ్య తెలిపారు.




DRAVIDIAN UNIVERSITY
NSS


DRAVIDIAN UNIVERSITY
NSS


DRAVIDIAN UNIVERSITY
NSS